క్లుప్తంగా

సూర్యాపేట రూరల్ ఎస్‌ఐగా బాలునాయక్


బాలునాయక్

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట రూరల్ ఎస్‌ఐగా బాలునాయక్ మంగళవారం స్థానిక రూరల్ పోలీసు స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. షీ టీమ్ ఎస్‌ఐగా విధులు నిర్వహించగా బదిలీపై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

తిరుమలగిరి ఎస్‌ఐగా సత్యనారాయణ


సత్యనారాయణ

తిరుమలగిరి : తిరుమలగిరి నూతన ఎస్‌ఐగా కె.సత్యనారాయణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ప్రసాద్ జిల్లా కేంద్రంలో వీఆర్‌కు బదిలీ అయ్యారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

దరఖాస్తు చేసుకోవాలి

అర్వపల్లి : ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక కోసం అర్హులైన పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలని డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2020 నవంబర్‌లోపు డిగ్రీ పూర్తిచేసిన పట్టభద్రులు ఓటు హక్కు కోసం వచ్చే నెల 6వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి ధ్రువపత్రాలను తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.

విమర్శించడం తగదు

అర్వపల్లి : రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి విమర్శించడం తగదని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నిద్ర సంపత్‌నాయుడు అన్నారు. మంగళవారం అర్వపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన చరిత్ర వెంకట్‌రెడ్డికి ఉందని చెప్పారు. వెంకట్‌రెడ్డిపై జగదీష్‌రెడ్డి తప్పుడు విమర్శలు మానుకోవాలని కోరారు.

బంగారు ఆభరణాలు చోరీ

సూర్యాపేట క్రైమ్ : 20 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైన సంఘటన మంగళవారం సూర్యాపేట పట్టణంలోని ప్రియాంక కాలనీలో చోటుచేసుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. పట్టణంలోని ప్రియాంక కాలనీకి చెందిన నగల వ్యాపారి రాగి పూర్ణశేఖర్ సతీమణి మంగళవారం రాత్రి తన కుమారుడిని ట్యూషన్ నుంచి తీసుకొచ్చేందుకు ఇంటికి తాళం వేసి వెళ్లింది. ఇది గమనించిన గుర్తు తెలియని దుండగులు ఇంటి డోర్ పగులగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. 20 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. సదరు మహిళ ఇంటికి వచ్చి చూసేసరికి తలుపులు ధ్వంసం చేసి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా 20తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు తెలిసింది. దీంతో ఆమె వెంటనే భర్తకు సమాచారం అందజేసింది. అనంతరం వారు చోరీ జరిగిన విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. సీఐ రాజశేఖర్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీం వేలి ముద్రలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజశేఖర్ తెలిపారు.

మృతురాలికి నివాళి

అర్వపల్లి : తిమ్మాపురం గ్రామానికి చెందిన ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ తల్లి బొడ్డు అయ్యమ్మ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతికి సీపీయూఎస్‌ఐ (ఆర్‌ఎం) రాష్ట్ర అధికార ప్రతినిధి చామకూరి నర్సయ్యతో పాటు వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత


పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు

నాగారం : అక్రమంగా ఇసుక రవాణా ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ వెంకట్రాములు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈటూరు గ్రామ సమీపంలోని బిక్కేరు వాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తుండగా రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతో పాటు పోలీసు సిబ్బంది అప్సర్, జానకిరాములు ఉన్నారు.

తండాల రోడ్ల దశ తిరిగేనా..

- ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు


చివ్వెంల నుంచి రాజుతండాకు వెళ్లే రహదారి

చివ్వెంల : మండలంలో తండాలు గ్రామ పంచాయతీలుగా మారినా వాటికి సంబంధించిన రోడ్ల విషయంలో మాత్రం ఎలాంటి పురోగతి లేదు. దీంతో ఆయా తండాల్లోని గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని ఎర్రసూర్యాతండా, రాజుతండా, వెంకట్ తండా, బులాకితండా, పాండ్యాతండాలకు రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. పదేళ్ల క్రితం మండలంలోని అన్ని తండాలకు కంకర రోడ్లు ఏర్పాటు చేశారని, తర్వాత ఎలాంటి చర్యలు చేపట్టలేదని పలువురు అంటున్నారు. ప్రస్తుతం తండాల రోడ్లన్నీ ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని విధంగా ఉన్నాయని ఆయా తండాల గిరిజనులు పేర్కొంటున్నారు. రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో రాత్రివేళల్లో అత్యవసర సమయాల్లో కనీసం ఆటోలు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కొత్తగా ఎన్నికైన ప్రభుత్వమైనా తమ తండాలకు నూతనంగా రోడ్లను నిర్మించాలని ఆయా తండాల గిరిజనులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం

“మా తండా నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే రోడ్డు సరిగా లేకపోవడంతో నిత్యం ఇబ్బందులు పడుతున్నాం. అధికారులకు ఎన్ని వినతిపత్రాలు ఇచ్చినా స్పందించడం లేదు. కనీసం నూతన ప్రభుత్వమైనా సమస్య పరిష్కరించాలి.

\- భుక్యా సాయికుమార్, ఎర్రసూర్యాతండా

సమస్యలు పరిష్కరించాలి

“మండలంలో చాలా తండాలకు నేటికీ సరైన రోడ్డు సౌకర్యం లేదు. దీంతో తండాలకు కనీసం ప్రైవేట్ వాహనాలు కూడా రావడం లేదు. ఫలితంగా గిరిజనులు అత్యవసర సమయాల్లో ప్రయాణం చేయాలంటే అనేక అవస్థలు పడుతున్నారు. నూతన ప్రభుత్వం తండాలపై శ్రద్ధ పెట్టి రోడ్ల దశను మార్చాలి.

\- ధరావత్ శ్రీనివాస్ నాయక్, రాజుతండా

ప్రజాసేవ చేసిన వారికి గుర్తింపు


నాగారం : పస్తాలలో సర్పంచ్ ఈశ్వరమ్మ దంపతులను సన్మానిస్తున్న జీపీ సిబ్బంది

నాగారం : ప్రజా సేవ చేసిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని పస్తాల గ్రామ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది అన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం బుధవారంతో ముగుస్తుండటంతో మండల పరిధిలోని పస్తాలలో సర్పంచ్ మల్యాల ఈశ్వరమ్మ నాగయ్య దంపతులను, ఎంపీటీసీ బండగొర్ల నరేష్, ఉపసర్పంచ్ చిత్తలూరి రమేష్, వార్డు సభ్యులను గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ, జీపీ సిబ్బంది బుక్క అంజయ్య, గడ్డం ముత్తయ్య, ఆంజనేయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కుంటపల్లిలో సర్పంచ్‌లకు సన్మానం..


మద్దిరాలలో సర్పంచ్‌లను సన్మానిస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

మద్దిరాల : మండలంలో సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తయినందున మంగళవారం కుంటపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్ సింగ్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు దామెర్ల వెంకన్న, లావుడ్యా వెంకన్న, కస్తూరి రాణి శ్రీనివాస్‌రెడ్డి, షేక్ ఇంతియాజ్‌ఖాతూన్ రజాక్, సురారపు గౌతమిరాజు, అక్కిరెడ్డి జ్యోతి ఉపేందర్ రెడ్డి, శిలివేరి భవాని లింగరాజు, బొబ్బిలి నర్సమ్మ, అంగోతు కోమలి, భూక్య లక్ష్మి, గుండ్ల కొమరయ్య, ఎంపీటీసీలు శిరంశెట్టి వెంకన్న, అవిలయ్య, ఎండీఓ సరోజ, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు రహిత సమాజాన్ని నిర్మించాలి

తిరుమలగిరి : కుష్టు రహిత సమాజం కోసం అందరం కృషి చేయాలని తిరుమలగిరి వైద్యాధికారి డాక్టర్ మల్లెల వందన కోరారు. మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని స్పర్శ్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఫిబ్రవరి 13వ తేదీ వరకు ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్ఓ బిచ్చునాయక్, హెచ్ఎం అంజయ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

అర్వపల్లిలోని కేజీబీవీలో..

అర్వపల్లి : అర్వపల్లిలోని కేజీబీవీలో మంగళవారం స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టువ్యాధి నిర్మూలనపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ వ్యాధిని నిర్మూలిస్తామని సిబ్బంది, బాలికలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ ఎల్. చరణ్, ఎస్ఓ నాగరాణి, ఎంపీహెచ్ఏ జ్యోతి, సీఆర్టీలు విజయశ్రీ, స్వప్నమేరి, ఏఎన్ఎం స్వాతి, రేణుక, భవాని, ఇంద్రజ్యోతి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరిలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు


అర్వపల్లి : అర్వపల్లిలోని కేజీబీవీలో..

పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక


నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

భానుపురి : సూర్యాపేట పట్టణ కేంద్రంలోని మన్నా చర్చిలో సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్ల ఫెలోషిప్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు సీహెచ్ సాల్మన్ రాజు, దుర్గం ప్రభాకర్, ఎం.హోజర్యా, గౌరవ సలహాదారు రూబెన్, బోక్క ఏలియా రాజు, పాస్టర్ రాజాబాబు ఆధ్వర్యంలో డా.పి.జాన్‌మార్క్ అధ్యక్షతన ఈ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా డా.జలగం జేమ్స్, ఉపాధ్యక్షులుగా పాల్వాయి కోర్నెలి, మామిడి క్రిష్టాఫర్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ సామెల్, సహ కార్యదర్శులుగా ఆర్.మోజెస్, మిద్దె నతనియెల్, కోశాధికారిగా శాగా యాకోబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొజ్జ ప్రశాంత్‌కుమార్, కో కన్వీనర్‌గా సైదా నాయక్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఐ.గాబ్రియెల్, పట్టణ ప్రధాన కార్యదర్శి ధరావత్ లాకునాయక్, బొల్లు జాన్‌పాల్, స్వర్జన్ రాజు, వి.పిలిఫ్, కుర్ర అపోలో, డా.డి.జాన్ ప్రకాష్, కొండేటి లాజర్, డా.గుంటూరు శాంతయ్య, యల్క ప్రభాకర్, క్రిష్టఫర్, కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు మారోజు వీరన్న జయంతి సభ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

అర్వపల్లి : తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగే తెలంగాణ మలిదశ ఉద్యమ నేత మారోజు వీరన్న జయంతి ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలని ఎంసీపీఐ(యూ) తుంగతుర్తి డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య కోరారు. మంగళవారం అర్వపల్లిలో జయంతి ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ ఉత్సవ ముగింపు సభకు ప్రతి ఒక్కరూ తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారోజు పాండు, మారోజు సోమన్న, సృజన, గుగ్గిళ్ల వేణుగోపాల చారి, పూసోజు సోమాచారి, రవీందర్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్‌ఐలకు సన్మానం

చివ్వెంల : నూతనంగా ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన బి.వెంకట్ రెడ్డిని పోలీస్ స్టేషన్‌లో మంగళవారం మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడ్డు విజయ్ కుమార్, మోలుగు రాజు, సిరపంగి నవీన్, చెరుకుపల్లి కిరణ్ కుమార్, సునీల్, బుచ్చిబాబు, గోపిచంద్ పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లి నూతన ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించిన ఐ. మహేందర్‌నాథ్‌ను మూసీ ప్రాజెక్టు మత్స్యకార్మిక సంఘం మాజీ చైర్మన్ అలువాల వెంకటస్వామి, మండల కాంగ్రెస్ నాయకుడు బైరబోయి న మహరాజు మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

పెన్‌పహాడ్ : నూతన ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన రవీందర్‌ను మంగళవారం దళిత సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో శాంతి భద్రతలను పరిరక్షించాలని, గ్రామాల్లో యువకుల భవిష్యత్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పుట్టల శ్రవణ్‌కుమార్, రవి, నకిరేకంటి సైదులు, మీసాల శివరామకృష్ణ, ఒగ్గు రవి, కొండేటి సందీప్, సంజీవ, దేవయ్య, నాగయ్య, మహేష్, నాగరాజు, కార్తీక్, వేణు పాల్గొన్నారు.

మద్దిరాల : మద్దిరాల నూతన ఎస్‌ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన మధును యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మామునూరి ఉపేందర్‌గౌడ్ మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమమంలో సర్పంచ్ శిలివేరు భవాని లింగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు శ్యాం, మహేందర్, మహేష్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎస్‌ఐకు సన్మానం..

సూర్యాపేట రూరల్ : గత రెండు సంవత్సరాలుగా రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వహించి మంగళవారం బదిలీపై వెళ్తున్న ఎస్‌ఐ సాయిరాంను రూరల్ పోలీసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐలు ఒగ్గు వెంకన్న, ముత్తయ్య, పోలీసు సిబ్బంది శ్రీరాములు, రవికుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.

నూతన డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ


డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సర్పంచ్

నూతనకల్ : డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి మంగళవారం నూతనకల్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తీగల కరుణశ్రీ మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం డీటీఎఫ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాక లింగయ్య, తండు వెంకటనారాయణ, నకిరేకంటి వెంకన్న, బయ్యా దేవేందర్, రాములు, సిద్ధిక్‌పాషా, పాల్వాయి భిక్షం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ

నడిగూడెం : మండలంలోని బృందావనపురంలో క్రిబ్‌కో ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు మంగళవారం నడిగూడెం సహకార సంఘం చైర్మన్ పుట్టా రమేష్ చేతుల మీదుగా కుట్టు మిషన్లు అందజేశారు. అదేవిధంగా గ్రామ పంచాయతీకి చెత్త కుండీలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, ఎంపీటీసీ గోలి సునీత, క్రిబ్‌కో మార్కెటింగ్ మేనేజర్ ఎస్.మునిరెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ పి.నవీన్ కుమార్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మాగాంధీకి ఘన నివాళులు


సూర్యాపేట : మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, అధికారులు, తదితరులు


నూతనకల్ : గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సూర్యాపేట : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ మహాత్ముడు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, వైస్‌చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్లు తాహేర్‌పాషా, ఖతర్ మహాజన్, ఆకుల కవిత, మడిపల్లి విక్రమ్, కో ఆప్షన్ వెంపటి సురేష్, స్వరూపరాణి, బత్తుల జానీ, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో మహాత్మాగాంధీ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, ఎంపీడీఓ కె. ఉమేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీఓ సందీప్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ నవీన్, ఏపీఓ చిలుక ఉపేందర్, ఏపీఎం మల్లేష్, ఈసీ నగేష్, టీఏలు యాదమ్మ, నాగమణి, దీపిక, సీఓలు బి.సుధీర్‌రెడ్డి, సంతోష, రేణుక, నవీన్‌తోపాటు సిబ్బంది ఉన్నారు.

ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో..


తుంగతుర్తిలో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు


అర్వపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ రేణుక

తుంగతుర్తి : మండల కేంద్రంలో గాంధీజీ వర్ధంతిని మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. గాంధీజీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శాంతి, అహింసా మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడని గాంధీజీ అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం గాంధీజీ జయంతిని నిర్వహించినట్లుగానే వర్ధంతిని కూడా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని బండరామారం గ్రామంలో గాంధీజీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అలాగే కుష్టువ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తుంగతుర్తిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తాటికొండ సీతయ్య, ఓరుగంటి సత్యనారాయణ, ఓరుగంటి సుభాష్, శ్రీనివాస్, లక్ష్మ య్య, నాగన్న, సంతోష్, కేదారి, సత్యనారాయణ, వెంకన్న, వినయ్, వీరన్న, నారాయణ, ఇందిర, ఉప్పలయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నూతనకల్ మండలంలో..

నూతనకల్ : జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వురు నాయకులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. అహింసా మార్గాన్ని ఎంచుకొని స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపిన మహానేత గాంధీజీ అని కొనియాడారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తీగల గిరిధర్‌రెడ్డి, గోరుగంటి మోహన్ రావు, దరిపెల్లి వీరన్న, పన్నాల మల్లారెడ్డి, కట్టా మల్లారెడ్డి, పాల్వాయి నాగరాజు, బొడ్డుపల్లి అంజయ్య, పసుల అశోక్, ఇరుగు కిరణ్, ఎస్‌కే అబ్బాస్ అలీ, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పంటల సాగుపై కొనసాగుతున్న సర్వే


గాజులమల్కాపురంలో పంటల సర్వే చేస్తున్న ఏఈఓ మనోజ్

- వివరాలు సేకరిస్తున్న ఏఈఓలు
- క్రాప్ బుకింగ్ యాప్‌లో నమోదు

పెన్‌పహాడ్ : యాసంగి సీజన్ పంటల సాగు వివరాల నమోదు ప్రక్రియను డిసెంబర్ 16న వ్యవసాయ అధికారులు ప్రారంభించారు. పెన్‌పహాడ్ మండలంలో ఏఈఓలు పంటల సాగు వివరాలను వ్యవసాయ క్షేత్రాల వద్దకు వెళ్లి సేకరిస్తున్నారు. అనంతరం క్రాప్ బుకింగ్ యాప్‌లో నమోదు చేస్తున్నారు. క్రాప్ బుకింగ్ కోసం ఏఈఓలు ఉపయోగిస్తున్న యాప్ పొలం వద్దకు వెళ్తేనే పనిచేస్తోంది. పొలానికి దాదాపు 50మీటర్ల దూరం వెళ్తే రైతుల పేర్లు, సర్వే నంబర్ల వివరాలు యాప్‌లో కనిపిస్తాయి. అప్పుడు రైతు వారీగా ఏ పంట సాగు చేశారు, ఏ రకం విత్తనం వేశారు, సాగునీటి సౌకర్యం తదితర వివరాలను అధికారులు యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఇప్పటివరకు అధికారులు 11,620 మంది రైతులకు సంబంధించి 21,361 ఎకరాల్లో పంటల వివరాలను యాప్‌లో పొందుపరిచారు.

పక్కాగా వివరాల నమోదు



“సర్వే నంబర్ల వారీగా పంటల వివరాలను క్రాప్ బుకింగ్ యాప్‌లో పక్కాగా నమోదు చేస్తున్నాం. క్లస్టర్ల పరిధిలోని గ్రామాల్లో సాగు చేసిన పంటల వివరాలను ఏఈఓలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి సేకరిస్తున్నారు. వివరాలు యాప్‌లో నమోదు చేస్తున్నారు. ప్రస్తుతం వరి నాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

\- కృష్ణసందీప్, ఏఓ

బైక్ ఢీకొని గాయాలు

చివ్వెంల : మండల పరిధిలోని దురాజ్‌పల్లి గ్రామ శివారులో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై మంగళవారం బైక్ ఢీకొని వృద్ధురాలికి గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దురాజ్‌పల్లిలోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన వల్లపు వెంకమ్మ జాతీయ రహదారి వెంట నడుచుకుంటూ సూర్యాపేటకు వెళ్తుండగా కోదాడ నుంచి సూర్యాపేట వైపు వస్తున్న బైక్ అదుపుతప్పి వెంకమ్మను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె తల, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితురాలిని స్థానికులు చికిత్స నిమిత్తం సూర్యాపేట జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ బి. వెంకట్‌రెడ్డి తెలిపారు.

బీసీలకు 40శాతం రిజర్వేషన్ హర్షణీయం

నాగారం : రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 40శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడం హర్షణీయమని యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు దాసరి లింగస్వామియాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడా రు. గత ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో విఫలమైందన్నారు. వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు తగిన ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ఆయనతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి


తుంగతుర్తిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో మాట్లాడుతున్న సఖి కోఆర్డినేటర్ చైతన్య


మద్దిరాల : పరీక్ష ప్యాడ్‌లను అందజేస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

తుంగతుర్తి : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సఖి కేంద్రం కో ఆర్డినేటర్ చైతన్య అన్నారు. బేటీ బచావో - బేటి పడావో కార్యక్రమంపై మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో జిల్లా సఖి కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. పోక్సో చట్టం, లింగ వివక్ష, సమానత్వం, పిల్లల అక్రమ రవాణా, హెల్ప్‌లైన్ నంబర్లు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, ఉపాధ్యాయుడు కృష్ణవేణి, సహదేవ్, రవికుమార్, హరికృష్ణ, రాజన్న, రాజు, సఖి కేంద్రం బాధ్యులు హేమలత, సుజాత, శైలజ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

మద్దిరాల : విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తుంగతుర్తి : మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన భోగోజు సురేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మంగళవారం మృతుడి బాల్య మిత్రులు, 1998–99 టెన్త్ బ్యాచ్‌కు చెందిన స్నేహితులు సురేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.45,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, తదితరులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు